ఓం శ్రీ సాయిరాం

శ్రీ సత్యసాయి సేవా సంస్థలు – ఆంధ్రప్రదేశ్

ప్రత్యేక సర్క్యులర్

సర్క్యులర్ సంఖ్య 05/SP/AP తే19.01.2023ది

# “శ్రీసత్యసాయి ఆత్మీయ ఆహ్వానం”

(సాయి భక్తులతో హృదయపూర్వక కలయిక)

ఫిబ్రవరి 01, 2023 నుండి మార్చి 13, 2023 వరకు

**సాయి సోదర సోదరీమణులకు సాయిరాం!**

శ్రీ సత్యసాయి సేవా సంస్థలు దక్షిణజోన్ అధ్యక్షులు ప్రో. ముకుందన్ గారి ఆదేశానుసారం క్రింద తెలిపిన కార్యక్రమం మనం శ్రద్ధగా, భక్తిగా చేపట్టి స్వామివారి కృపకు పాత్రులవుదాము:

*“మీరు సేవా సమితి (సత్యసాయి సంస్థ) లో ప్రవేశించటం, సంస్థ కార్యకలాపాలలో పాల్గొంటూ వాటిని ఇతరులతో పంచుకోవడం స్వామి కోసంగాని, ఇతరుల కోసం గానీ కాదు. ధర్మాన్ని నిలబెట్టడం మరియు సంరక్షించడం అనే మీ కర్తవ్యాన్ని నిర్వర్తించడం కోసమే”* *-భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారు*

మన ప్రియతమ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారు సమితి (సేవా సంస్థ) సభ్యుల విధులను చాలా వివరంగా తెలియపరచారు. వాటిలో ఒక ప్రాథమికమైన బాధ్యత ఏమిటంటే సంస్థ సభ్యులు సాయి భక్తులను కలుసుకొని వారికి సాయి సంస్థ ప్రతి వారం నిర్వహించే కార్యకలాపములను ఇతర కార్యక్రమాల వివరములను తెలియచెప్పటం. ఇది ఎందుకంటే ఆ భక్తుల వద్ద సమితి గురించి వివరంగా సమాచారం ఉన్నట్లయితే వారికి ఆసక్తి కలిగినప్పుడు సంస్థ కార్యక్రమములలో వారికి ఆసక్తి ఉన్న కార్యక్రమాలలో పాల్గొనటానికి వీలవుతుంది.

కోవిడ్ ఉపద్రవం తర్వాత అందరి సాయి భక్తులను వ్యక్తిగతంగా కలుసుకొనటం మరియు సాయి సంస్థలో (సమితి) రూపొందించి నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమములు ద్వారా వారిలో ఆసక్తిని (స్ఫూర్తిని) కలిగించడం చాలా ముఖ్యం.

(తదుపరి పేజీలో)

ఇటువంటి ఆలోచనతోనే "శ్రీ సత్యసాయి ఆత్మీయ ఆహ్వానం "కార్యక్రమము రూపొందించబడినది. ఈ కార్యక్రమములో సమితిలోని ప్రతి క్రియాశీలక సభ్యుడు/సభ్యురాలు వారి ఇంటి సమీపంలో గల కనీసం పదిమంది భక్తులను కలిసి వారితో సంప్రదించాలి.

**సాయి భక్తులతో "ఆత్మీయ ఆహ్వానం" ( Heart to Heart) కార్యక్రమంలో అనుసరించవలసిన విధానం:**

* ఒక్కొక్క సమితి సభ్యుడు/సభ్యురాలు సంప్రదించవలసిన పదిమంది భక్తుల ఇండ్ల జాబితాను సమితి కన్వీనర్ తయారు చేయాలి.

*సమితి సభ్యుడు భక్తులను వారి ఇండ్ల దగ్గర సంప్రదించిన తర్వాత వారికి స్వామి ఫోటో, స్వామి ప్రసాదం ఇచ్చిస్వామి ప్రేమతో తెలియచేసిన విధంగా సంస్థ కార్యక్రమములలో పాల్గొనడంలో గల ప్రాముఖ్యతను వివరించే ఒక కరపత్రమును వారికి అందివ్వాలి.

ఒక వ్యక్తిని భగవంతునికి (స్వామి) కి సన్నిహితంగా చేర్చడమే అత్యుత్తమమైన సేవ యని ఒకసారి స్వామి ప్రేమతో వివరించారు. ఇటువంటి ఉన్నతమైన ప్రయత్నంలో సహాయపడి, మార్గదర్శనం చేసి ఈ సేవను స్వామి సంతోషపడే రీతిలో జరిగేటట్లు మనకు సహాయం అర్థిస్తూ మన ప్రియతమ భగవానుని ప్రార్థిద్దాం.

గమనిక: ఈ కార్యక్రమం యొక్క ప్రగతిని రాష్ట్ర/జిల్లా/సమితి స్థాయి ఆధ్యాత్మిక సమన్వయకర్తలు ఎప్పటికప్పుడు సమీక్షించి నివేదికను రాష్ట్ర కార్యాలయానికి పంపగలరు.

సదా శ్రీ సత్యసాయి భగవానుని సేవలో

(ఆర్. లక్ష్మణరావు)
రాష్ట్ర అధ్యక్షులు

R Lakshmana Rao - State President, SSSSO AP
9440168606
Sri Sathya Saran, MIG - 8, APHB Colony, Old Srikakulam, Srikakulam - 532 001.
sp.ap@sssoindia.org
rlaxmanarao@rediffmail.com